తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 25-05-2025 పేజీ :-18

## యాచారంలో ఘోర రోడ్డు ప్రమాదం..

### ఇద్దరు యువకులు దుర్మరణం

యాచారం : యాచారం మండల కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరు గిరిజన యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ ఘటన యాచారం మండల కేంద్రంలోని తిరుమలేశుని గుట్ట సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి నాగార్జునసాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై చోటు చేసుకున్నది. సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా మల్లేపల్లి మండలం దంజిలాల్ తండాకు చెందిన రామావత్ అరుణ్ నాయక్, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం పల్లె చెల్కతండాకు చెందిన విస్లావత్ అశోక్ నాయక్‌లు బుల్లెట్ వాహనంపై హైదరాబాద్ నుంచి మాల్ వైపు వస్తున్నారు.



# ఐదు జిల్లాల్లో అతిభారీ వర్షాలు..

## ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

తెలంగాణలో రానున్న ఐదురోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. రాబోయే రెండుమూడు రోజుల్లో తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఏపీ వరకు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగానే ఉన్నాయని తెలిపింది. ఈ నెల 27న పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇక తెలంగాణలో రాబోయే మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఐదు నుంచి ఏడు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశాలున్నాయని తెలిపింది. 2లో



## నకిలీ పత్రాలు సృష్టించి భవన నిర్మాణం

### సీజ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

కొండాపూర్, మే 24 : నకిలీ పత్రాలు సృష్టించి నిర్మిస్తున్న ఆరంతస్తుల భవన నిర్మాణాన్ని శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. కొండాపూర్ డివిజన్ పరిధి రాజరాజేశ్వరి నగర్ కాలనీలోని 147 ప్లాట్ నంబర్లో ఉన్న 300 గజాల స్థలం ఉంది. ప్రమీల మరణించడంతో సదరు బిల్డర్ ప్రమీల సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలను తయారు చేశారు. సృష్టించిన పత్రాలతో గోల్కొండ రమేశ్ పేరిట జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో స్టిల్ట్ ప్లస్ 3 భవన నిర్మాణ అనుమతులు తీసుకుని నిర్మాణాన్ని 2లో




## నకిలీ విత్తనాలను అమ్మితే లైసెన్సులు రద్దు

### జడ్చర్ల మండలం ఈర్లపల్లి తండాలో 50 కిలోలు పట్టివేత

11లో వివరాలు వెల్లడించిన డీఏవో వెంకటేశ్, సీఐ కమలాకర్



## ఫైనల్ విజేతగా సాలిండాపూర్ క్రికెట్ జట్టు

**బొంరాస్ పెట్ మే 24 ప్రజా జ్యోతి:** బొంరాస్ పెట్ మండల పరిధిలోని నాందాపూర్ లో నూతనంగా ఏర్పాటైన ప్రైవేట్ పాఠశాల గర్గీ విద్యానికేతన్ యజమాన్యం మండల స్థాయిలో ఆ పాఠశాల మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్నారు.అయితే శనివారం రోజు ఫైనల్లో నాందేడ్ పూర్ జట్టు పైన సాలిండాపూర్ క్రికెట్ జట్టు ఘన విజయం సాధించింది.

## నకిలీ పత్రాలు సృష్టించి భవన నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించాడు. విషయం తెలుసుకున్న ప్రమీల కుటుంబ సభ్యులు కూకట్‌పల్లి కోర్టును ఆశ్రయించారు. పరిశీలించిన కోర్టు సదరు నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ సదరు బిల్డర్ నిర్మాణ పనులు కొనసాగిస్తుండడంతో మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 20న హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారులు, గచ్చిబౌలి పోలీసుల బందోబస్తు మధ్య శనివారం సదరు భవనాన్ని సీజ్ చేశారు. సీజ్ చేసిన వారిలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకట రమణ, టీపీఎస్ సంతోష్ కుమార్, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ హబీబుల్లా ఖాన్, తదితరులు ఉన్నారు.

## ఐదు జిల్లాల్లో అతిభారీ వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

శనివారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. 26న నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. 27న కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని చెప్పింది. 28న ఆదిలాబాద్, కుమ్రంభీ ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

# గిన్నిస్ రికార్డు నమోదు చేసిన ఎల్ఐసి



**గద్వాల( ప్రజాజ్యోతి) మే 24:** ఎల్ఐసి ఆఫ్ ఇండియా ఒకే ఒక్క రోజులో 5,88,107 పాలసీల ద్వారా 1000 కోట్ల ప్రీమియంను 4,52,839 ఏజెంట్ల ద్వారా సేకరించి ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించింది.ఈ విశయాన్ని సంబంధిత అధికారులు ఎల్ఐసీ చైర్మన్ సిద్ధార్థ మహంతి కి అధికారికంగా ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. గడిచిన జనవరి 20 వ తారీఖున దేశవ్యాప్తంగా మాడ్ మిలియన్స్ డే పేరుమీద నూతన వ్యాపారాన్ని సేకరించే లక్ష్యంతో ఏజెంట్లందరినీ పురమాయించి ఈ ఘనతను సాధించిన ఇన్సూరెన్స్ సంస్థగా ఎల్ఐసి రికార్డు నెలకొల్పింది.నూతన వ్యాపారాన్ని సేకరించే పలురకాల పిలుపులో భాగంగా ఎల్ఐసి చైర్మన్ జనవరి 20 వ తారీకున మెడ్ మిలియన్ డే గా పిలుపునిస్తూ అందరిని పురమాయించారు. దాంతోనూతనోత్సాహంతో ఉద్యోగులు మార్కెటింగ్ సిబ్బంది కలిసి చరిత్ర సృష్టించారు.పాలసీదారుల సేవలో అప్రతిహత ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నందుకు ప్రజలు ఎల్ఐసీ పిలుపుకి తమ స్పందనను పునరుద్ఘాటించారు. అయితే సంస్థ పిలుపును మొక్కవోని దీక్షతో మరియు సర్వ శక్తులూ ఒడ్డిదిగ్విజయ్యపరిచినందుకు ఏజెంట్లు మార్కెటింగ్ అధికారులు మరియు ఉద్యోగులకు అభినందనీయులు. రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని రికార్డులను నెలకొల్పే అవకాశం ఉన్నదని దీనిద్వారా స్పష్టంగా అర్థం అవుతుంది ఙగడిచిన సంవత్సరం ఏకపక్షంగా ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఐఆర్‌డిఎఐ ద్వారా అమలుపరిచిన ఏజెంట్ల కమిషన్ తదితర మార్పుల కారణంగా సంస్థలో కొంత నిస్పృహ పూరిత వాతావరణం నెలకొన్నప్పటికీ ఈ ఘనత సాధించబడింది. దీనికి తోడు ఇన్సూరెన్స్ చట్టాల్లో పెను మార్పులు తీసుకువచ్చి విదేశీ పెట్టుబడికి అనుకూలంగా భారత ఇన్సూరెన్స్ రంగాన్ని మార్చ బోయే ప్రయత్నాలను కేంద్రం ముమ్మరం చేసింది, ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీని తగ్గించబోతున్నారు అన్న వార్తలు ఎప్పటికప్పుడు వెలువడుతూ తాత్సారం జరిగింది,మరియూ ఎల్ఐసిలో అవసరం లేకున్నా జరిపిన వాటాల ఉపసంహరణ ఐపీఓ అనంతరం ఎల్ఐసి వాటా ధర పెద్దగా పరుగులు పెట్టక పోవడము కూడా ఉన్నది.ఈ ప్రతికూల పరిస్థితులన్నింటిని అధిగమించి ఒక్క రోజులోనే మహత్తర రికార్డును నెలకొల్పడం అంటే నెహ్రూ స్థాపించిన ఈ ఆధునిక దేవాలయపు అస్తిత్వమూ అంత గొప్పది అనమాట. ఎల్ఐసిలోని మెజారిటీ కార్మిక సంఘం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఎఐఐఇఎ ప్రతి సంవత్సరం జనవరి 19 ని ఇన్సూరెన్స్ బిజినెస్ నెషనలైజేషన్ దినోత్సవంగా జరిపే క్రమంలో భాగంగా నూతన వ్యాపారానికై అనేక ప్రాంతాల్లో కార్యక్రమాలు చేపడుతోంది.ఈ సంవత్సరం చైర్మన్ పిలుపు మేరకు సదరు దినోత్సవాన్ని జనవరి 20 న జరపాల ని సభ్యులందరిని పురమాయించి ఈ మహత్తర కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది. ఎంతో అనుభవము మరియు పాలసీదారులకు ప్రతిఫలాత్మక ఫలితాలను ఇవ్వడంలో ముందంజలో ఉన్న ఎల్ఐసీ లో నూతన రక్తం ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.అనగా రానున్న పదేళ్ల కాలంలో ఏర్పడే విపరీతమైన ఖాళీలను యువతతో భర్తీ చేయాల్సిన అవసరం ఉంది.తద్వారా తలెత్తుతున్న కొత్త కొత్త అంచనాలను ఎదుర్కోవడం చాలా సులభం అవుతుంది.కానీ అలాంటి ప్రయత్నాలకు కేంద్ర సహకరించకపోవడం దురదృష్టకరం. ఎల్ఐసీ ఐపీఓ అనంతరం కొన్నిరకాల నిర్బంధాలు కంపెనీల చట్టం ప్రకారం ఉన్నప్పటికీ కేంద్రం ప్రభుత్వరంగాలకి కొన్ని వెసులుబాట్లను కల్పించే అవకాశం ఉన్నది. అందుచేత నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకు నేందుకు, కొత్త నియామకాలను చేపట్టేందుకు, ప్రతిభావంతులైన ప్రస్తుత సిబ్బంది ని మరింత కార్యోన్ముఖులను చేసేందుకు ఎల్ఐసీ ఆఫ్ ఇండియాకు స్వయంప్రతిపత్తి కల్పించడం ఎంతో అవసరం.ఇది దేశ ఆర్థిక స్వావలంబనను పరిపుష్టం చేసే అంశము. భారతదేశంలో ఎల్ఐసీతో పాటు మరో 26 కంపెనీలు మార్కెట్లో ఉన్నాయి. కొన్ని కంపెనీలు ఎల్ఐసి సాధించిన ఈ ఒక్కరోజు ఘనత ని సంవత్సరం పాటు కూడా నెరవేర్చలేకపోతున్నాయి. ప్రైవేట్ కంపెనీల వ్యాపారాలలో 50% మేరకు తప్పు దోవలో అమ్మకాలు జరుగు తున్నట్లు పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక సర్వే తమ నివేదికలో పేర్కొన్నది.అంతే కాకుండా ప్రైవేట్ కంపెనీలలోని మార్కెటింగ్ సిబ్బంది తోలగివేత నిష్పత్తి అత్యధిక శాతంగా ఉన్నది.ఇప్పటికి కూడా కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతున్న ప్రైవేట్ కంపెనీ లు ఇన్సూరెన్స్ విస్తరణలో విఫలమవుతున్నాయి. కానీ ఎల్ఐసీ మాత్రం తన లక్ష్యాన్ని ఏనాడు మర్చిపోకుండా తక్కువ ప్రీమియం తో ఎక్కువ మంది ప్రజలకు ఇన్సూరెన్స్ కవరేజీని అందించే బాద్యతను నెరవేరుస్తూనే ఉన్నది. అంచేత కేంద్రం ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేసే ఇన్సూరెన్స్ చట్ట సవరణలను ఉపసంహరించుకుని ఎల్ఐసిని బలపరిచగల విధానాలకు అవకాశం ఇవ్వడమే దేశ భవిష్యత్తుకు అవసరం ఉంటుంది.

# 29 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సందడి





**-చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేనివి**

**-కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి**

**-ప్రభుత్వ నెంబర్ వన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్**

**తాండూర్ మే 24 ప్రజా జ్యోతి:** 29 ఏళ్ల క్రితం తాండూరు పట్టణంలోని నెంబర్ వన్ ఉన్నత పాఠశాలలో 1995-1996 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకునేలా తాండూరు పట్టణ శివారులోని దుర్గాగ్రాండీర్ హెూటల్ నందు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి,ప్రభుత్వ నెంబర్ వన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో 1995-1996 విద్యా సంవత్సరంలో తాండూరు పట్టణంలోని ప్రభుత్వ నెంబర్ వన్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన అభ్యర్థులు గత 29 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విభాగాలలో స్థిరపడిన నాటి విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళనంలో సందడి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి చదువుకున్న ఆ రోజులు జీవిత కాలమంతా గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. జన్మించిన స్వస్థలం ఏ విధంగా అయితే ఉంటుందో అలాగే పదవ తరగతి చదువుకున్న ఆ పాఠశాల తరతరాలుగా గుర్తుండి పోతుందని చెప్పారు. 29 సంవత్సరాల అనంతరం కూడా నాటి విద్యార్థులు ఈరోజు ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఇలాగే మీరందరూ ఒకరినొకరు స్నేహ పూరితంగా ఉంటూ ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న అలనాటి పూర్వ విద్యార్థులు. పలువురు పెద్దలు తదితరులు ఉన్నారు.



# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ

**కంటోన్మెంట్/సికింద్రాబాద్ మే. 24 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం లబ్దిదారులు 42 మందికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్ లోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భాంగా అయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదవాళ్లందరికి అందుతాయని, ఆర్థికంగా కొన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 గ్యాస్ సిలిండర్, మహిళలను కోటీశ్వరులను చేసే పథకాలు ఇలా మహిళా సాధికారిత దిశగా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ధన్యవాదాలు తెలియచేశారు.

# మాదాపూర్ శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి,మే 24 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో డాక్టర్ వినీల రావు శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. గణేష్ పంచరత్న, బ్రహ్మాంజలి, శివ తాండవం,బృందావన నిలయే,రామాయణ శబ్దం, జతిస్వరం, బాల గోపాల తారంగం, కొలువైతివా రంగ సాయి,భో శంభో,దశావతారం, హిందోళ తిల్లాన అంశాలను కళాకారులూ రుత్విజ,శాన్వి, వివేకా,సన్మితి, ఆరాధ్య,సిరి చందాన,గౌతమి, శిరీష, రితిక, విశితా,సింధు,సాయి సరయు, వైష్ణవి,చరిత కృష్ణ, స్రవంతి,దివ్య, గాయత్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.గౌరీ శంకర్ గారు ముఖ్య అతిధిగా విచ్చేసి కళాకారులను అభినందించారు.



# శనీశ్వర దేవుని ఆరాధించడం వల్ల జీవితంలో సుఖ సంతోషాలు- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శని త్రయోదశి సందర్భంగా మదనపల్లి శనీశ్వరాలయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు**

**రాజేంద్రనగర్, మే 24 (ప్రజా జ్యోతి) :** శనీశ్వర దేవుని ఆరాధించడం వల్ల జీవితంలో సుఖ సంతోషాలు కలుగుతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శని త్రయోదశి సందర్భంగా శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి లోని శనీశ్వర ఆలయంలో శనీశ్వరుడికి తైలాభిషేకం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ శని త్రయోదశి రోజు శనీశ్వర ఆలయంలోని స్వామివారికి నువ్వుల నూనెతో అభిషేకం చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుందన్నారు కష్టాలన్నీ పోయి సుఖసంతోషాలతో ఉంటారన్నారు. గతంలో శనీశ్వరాలయానికి వెళ్లాలంటే కర్ణాటక రాష్ట్రానికి వెళ్లే వారమని ఇప్పుడు మన శంషాబాద్ మండలంలోని శనేశ్వర దేవాలయం నిర్మించడం ప్రజలందరికీ అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు కూడా సౌకర్యవంతంగా ఉందన్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి వర్షాలు సమృద్ధిగా పడి పంటలు విరివిగా పండాలని సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగే విధంగా



స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. శనీశ్వర దేవాలయ చైర్మన్ శంకర్ రాజు ముఖియా,పిఏసిఎస్ చైర్మెన్ శ్రవణ్ కుమార్ గౌడ్, శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దూడల వెంకటేష్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్, నాయకులు మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,మోహన్ నాయక్, శ్రీకాంత్ గౌడ్,ఉదయ్,జగన్ గౌడ్,నీరటి రాజు, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి- కార్పొరేటర్ తోకల శ్రీ నివాస్ రెడ్డి

**జిహెచ్ఎంసి, వాటర్ వర్క్ అధికారులతో కలిసి డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్, మే 24 (ప్రజా జ్యోతి) :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.(రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని మైలార్దేవుపల్లి విలేజ్ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ వ్యవస్థ దెబ్బలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన దృష్టికి రావడంతో శనివారం జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్ %ఉ% ఎస్పి అధికారులతో కలిసి కాలనీలో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలో కలుషితమైన నీరు రావడం జరుగుతుందని నీటిని టెస్టింగ్ కి పంపించి వ్యర్థ పదార్థాలు కలవకుండా చూడాలని సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన దశలవారీగా



పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. డివిజన్లో ఎక్కడ సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారులతో చర్చించి ప్రజలకు సమస్యలు రాకుండా శాశ్వతంగా పరిష్కారమయ్యే దిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్పి డిజిఎం రేణుక, సూపర్వైజర్ లోక్ నాథ్, రవి నాయక్,నాయకులు మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, రాజేష్, బాల్ రెడ్డి, రవీందర్, అనిల్, రవి, శంకర్ రెడ్డి,జిహెచ్ఎంసి సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన చైతన్య వేదిక సంస్థ అధ్యక్షుడు అలిగే జీవన్. ఉద్యమ నేత కారుపై దాడి. ధ్వంసమైన కారు అద్దాలు

**.ప్రజాస్వామ్యంపై దాడిగా ఖండిస్తున్నాం. కోటరీ నర్సింలు.**

**కె వి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు**

**కల్హే ర్. 24.మే. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లా, నారాయణ ఖేడ్ నియోజకవర్గ బహుజన చైతన్య వేదిక సంస్థ వ్యవస్థాపకులు, ప్రజా సమస్యలపై చురుకుగా పోరాడుతున్న యువ న్యాయవాది అలిగే జీవన్ కీ చెందిన కారుపై గుర్తు తెలియని దుండగులు దాడికి పాల్పడ్డారు. జూకల్‌లో జరిగిన వివాహ వేడుక కార్యక్రమం అనంతరం, ఆయన అర్ధరాత్రి నిలిపివున్న కారును (%ూా11 ాజీ% 8652) దుర్మార్గంగా ధ్వంసం చేయడం జరిగింది. ఈ దాడిలో కారు వెనుక అద్దం పూర్తిగా విరిగిపోయింది. ఈ చర్య చట్ట వ్యతిరేకం మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య విలువలపై చేసిన దాడిగా మేము భావిస్తున్నాం. ఈ దాడి వెనుక ఉన్న దురుద్దేశం అలిగే జీవన్ గారు బహుజన హక్కుల కోసం పోరాడుతున్న ప్రజా నాయకులు. ఆయన చేస్తున్న ఉద్యమం పట్ల భయభ్రాంతులకు లోనైన శక్తులు, చీకటి కోణాల నుండి వచ్చిన ఈ దాడి, ఉద్యమాన్ని అణిచివేయాలన్న కుట్రకు నిదర్శనం. ఇది కేవలం ఒక కారుపై దాడి కాదు ం ఇది ఒక ఉద్యమంపై దాడి. ఈ దాడిపై వెంటనే కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ జరపాలి. దాడిలో పాల్గొన్న దుండగులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. అలిగే జీవన్ గారికి మరియు ఉద్యమ కార్యకర్తలకు పోలీస్ భద్రత కల్పించాలి. ఈ దాడులు మమ్మల్ని వెనక్కి లాగలేవు. బహుజనుల హక్కుల కోసం మేము పోరాటం కొనసాగిస్తాం. దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందుకు తేవాలనే దిశగా, ప్రజా సమర్థనతో ఉద్యమాన్ని మరింత బలంగా నడుపుతాం.దోషులను శిక్షించే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.





## పార్టీ బీమా కార్యకర్తల కుటుంబాల్లో వెలుగులు నింపుతుంది

**కంటోన్మెంట్/సికింద్రాబాద్ మే. 24 (ప్రజా జ్యోతి):** గులాబీ దళమంటే సీఎం కేసీఆర్‌కు ఎంతో అ'భీమా'నం. కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు.. అందుకే పార్టీశ్రేణులకు ఇన్సూరెన్స్ రూపంలో భరోసా కల్పిస్తున్నారు అని పార్టీకి వెన్నంటే ఉండే కార్యకర్తలకు ఆపత్కాలంలో అండగా నిలుస్తున్నారు అని కంటోంమ్నెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు. కంటోంమ్నెంట్ బోర్డు ఒక్కటవ వార్డ్ బోయినపల్లి చిన్న తోకట్టకు చెందిన BRS పార్టీ కార్యకర్త కడెం పావని కొన్ని నెలల క్రితం వంట చేస్తుండగా ప్రమాద వశాత్తు జరిగిన అగ్ని ప్రమాదం లో మృతి చెందింది ఈ నేపథ్యం లో స్థానిక బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోయినపల్లి మార్కెట్ యార్డ్ మాజీ సభ్యురాలు మీనా భాస్కర్ ల చొరవతో %దీ=నా% పార్టీ సభ్యత్వం కలిగి వున్నా కడెం పావని కి %దీ=నా% బీమా పథకం కోసం పార్టీ కి దరఖాస్తు చేసారు దీంతో పార్టీ బీమా క్రింద ఆమె పేరుతో రెండు లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది దీంతో మంజూరైన పార్టీ చెక్కులను శనివారం మహేశ్వర్ రెడ్డి అయన పార్టీ కార్యాలయం లో కుటుంభం సభ్యులకు అందజేశాడు , ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. కార్యకర్తలకు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అమలు చేస్తున్న బీమా పథకం కార్యకర్తల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నది.అని అన్నారు ఈ క్రమంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు కేసీఆర్ బీమా పథకాన్ని తీసుకొచ్చారు అని బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకి ఈ బీమా ద్వారా రూ. 2లక్షల ఆర్థిక సాయం అందుతుంది అని అన్నారు కార్యక్రమంలో విజయ్ , శంకర్ , లక్ష్మి రాజు పాల్గున్నారు

## మేము సైతం – దేశం కోసం

**జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఎల్.బి నగర్ పరిధిలోని మన్సూరాబాద్ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతనలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే "మనం సైతం - దేశం కోసం" కార్యక్రమంలో భాగంగా తిరంగ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ర్యాలీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు దిల్సుఖ్‌నగర్ బస్ స్టాప్ నుండి ప్రారంభమై కొత్తపేట్ అష్టలక్ష్మి దేవాలయ ఆర్చ్ వరకు కొనసాగుతుందని తెలిపారు. దేశభక్తిని ప్రదర్శించే ఈ ర్యాలీలో మాజీ రిటైర్డ్ జవాన్లు, యువత, కార్యకర్తలు, హిందూ బంధువులు, సమాజంలోని ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.



# కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేద్దాం

**ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కాంగ్రెస్ మధుయాష్కి గౌడ్, శివసేన రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని శనివారం సాగర్ రింగ్ రోడ్ చౌరస్తాలోని వన్ కన్వెన్షన్ లో నిర్వహించడం జరిగింది. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్చార్జి మధుయాష్కి గౌడ్ జిల్లా పరిశీలకులు శివసేన రెడ్డి ధారాసింగ్ , ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ శివసేన రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. డివిజన్ల అధ్యక్షులు తో పాటు నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు , బూత్ అధ్యక్షులను కూడా నూతనంగా ఏర్పాటు చేసున్నట్లు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధ్యక్షులకు పార్టీ పరంగా ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని వివరించారు. నియోజకవర్గ ఏ బ్లాక్, బి బ్లాక్ అధ్యక్షుల నియామకాలు కూడా ఉంటాయన్నారు. బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ స్థాయి అధ్యక్షుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పార్టీకి సమయం కేటాయించి పనిచేసేవారు ముందుకొచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పార్టీ అన్ని విధాలుగా ఆలోచించి సమర్థులను ఎంపిక చేస్తుందని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా డివిజన్ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి రాగుల వెంకటేశ్వర్ రెడ్డి టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా టిపిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్ , ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల చీఫ్ ఏజెంట్ , న్యాయవాది చలకాని వెంకట్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి , యోగీశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ శ్రీపాల్ రెడ్డి శశిధర్ రెడ్డి , కుట్ల నరసింహ యాదవ్ , మంజులా రెడ్డి, బుడ్డ సత్యనారాయణ, చెన్నగౌని రవీందర్, వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు గణేష్ నాయక్ పన్యాల జయపాల్ రెడ్డి, రమేష్ నాయక్, కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్, షేక్ షాకీర్, మహిళా నాయకురాలు రజనీరావు , రాజేశ్వరి వసంత, అనసూయ, అమరావతి, కవిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ఎంపిక. రాజీవ్ యువవికాస్ పథకాల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించిన

**నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



**కల్హే ర్. 24.మే. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అన్ని మండలాలకు చెందిన ఎంపీడీవో అధికారులతో క్యాంప్ కార్యాలయంలో సమావేశ నిర్వహించి. అధికారులతో సమన్వయ పర్యవేక్షణగా సహాయ సహకారాలతో ప్రభుత్వం తెచ్చినటువంటి పథకాలను లబ్ధిదారులకు అందించే బాధ్యత అందరిది అని శాసనసభ్యులు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ మరియు రాజీవ్ యువ వికాస్ పథకంలోని లబ్ధిదారులను త్వరగా ఎంపిక చేయాలని నారాయణఖే నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన లిగౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ అర్హులైన బహు నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ఎంపిక ప్రక్రియ ను తొందరగా పూర్తి చేసి ప్రోసిడింగ్ పత్రాలను అందివ్వాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద నిరుద్యోగ యువకుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఎంపిక ప్రక్రియను లబ్ధిదారులకు పథకాలను అందివ్వాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, నాగిల్ గిద్ద మండల ఎంపీడీవో మహేష్ కులకర్ణి, మనుర్ మండల ఇంచార్జీ ఎంపీడీవో హైమద్ హుస్సేన్ , కల్హేర్ ఎంపీడీవో రమేష్ బాబు, సిర్గాపూర్ ఎంపీడీవో మల్సూర్ నాయక్,కంగ్టి ఎంపీడీవో సత్యయ్య, నిజాంపేట్ మండల ఎంపీడీవో సంగ్రామ్ శంకరంపేట్ మండల సూపరిండెంట్ గారు,తదితర అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా కావ్య సారీస్ మరియు జువెలర్స్ ప్రారంభోత్సవం




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఎల్బీనగర్ పరిధిలోని విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్ సమీపంలో కావ్య సారీస్ అండ్ జూలర్స్ ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది యాజమాన్యం నిర్వాహకురాలు కావ్య రెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణలో సాంప్రదాయాలకు సంస్కృతికి ప్రసిద్ధి చెందిన పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నాయని మంచి డిజైన్లతో కస్టమర్లకు అందించే విధంగా ఉన్నాయని అన్నారు ప్రతి సారీస్ కొనుగోలుపై రూ 8999 గ్రామ్ గోల్డ్ ఉచితమని అన్నారు ఇది కేవలం మూడు రోజుల వరకే ఉంటుందని తెలియజేశారు మాది ఇది రెండవ బ్రాంచ్ అని చక్కటి వెరైటీ డిజైన్లతో బంగారు ఆభరణాలపై రాయితీ ఇవ్వనున్నామని అలాగే వివిధ రకాల పట్టు చీరలపై డిస్కౌంట్ ఇస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు ఇది ఒక అందమైన వస్త్ర ప్రపంచం అని అన్నారు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో గంగుల వీరారెడ్డి వనజ శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పాలన అధికారుల పరీక్షకు సర్వం సిద్ధం

**ు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి , మే 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:** గ్రామ పాలన అధికారుల పరీక్షకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు శనివరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో వెల్లడించారు. గ్రామ పాలన అధికారుల నియామకం కోసం స్క్రీనింగ్ టెస్ట్ / అర్హత పరీక్ష నిర్వహణ - ఏర్పాట్లు "గ్రామ పలానా ఆఫీసర్" స్క్రీనింగ్ అర్హత పరీక్ష 25-05-2025న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు ... అభ్యర్థి పాస్‌పోర్ట్ ఫోటోను నిర్దేశించిన ప్రదేశంలో అతికించాలి లేకుంటే, పరీక్షకు ప్రవేశం నిరాకరించబడుతుందనీ, హాల్ టికెట్‌ను పరీక్ష కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద పరీక్షా హాలులో కూడా చూపించాలి, లేని పక్షంలో అభ్యర్థులు పరీక్ష రాయడానికి అనుమతించబడరన్నారు. నామినల్ రోల్స్‌లో అతికించడానికి అభ్యర్థి పరీక్షా హాలులో ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటోను చూపించాలన్నారు .అభ్యర్థులు అసలు పరీక్ష తేదీకి ఒక రోజు ముందు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, వారి పరీక్షా కేంద్రం గురించి నిర్ధారించుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందు అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతిస్తారన్నారు. ఉదయం 10:00 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతించరు. అభ్యర్థులు ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోకి అనుమతించబడరు,పరీక్ష ముగిసే వరకు బయటకు వెళ్లడానికి అనుమతించబడరు. అభ్యర్థులు మొబైల్ / సెల్యులార్ ఫోన్లు, టాబ్లెట్లు, పెన్ డ్రైవ్, బ్లూటూత్ పరికరాలు, మణికట్టు గడియారాలు, వాచ్ కాలిక్యులేటర్లు, లాగ్ టేబుల్స్, వాలెట్లు, పర్సులు, నోట్స్, చార్టులు, వదులుగా ఉన్న షీట్లు లేదా రికార్డింగ్ పరికరాలను శరీరానికి లేదా జేబుల్లో పెట్టుకొని తీసుకెళ్లకుండా తనిఖీ చేయబడతారు.

## తప్పిపోయిన ఇద్దరు బాలలను రెండు గంటల వ్యవధిలోనే తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు




**బాలానగర్, మే 24 (ప్రజా జ్యోతి) :** రాత్రి సమయంలో తప్పిపోయిన ఇద్దరు బాలలను బాలానగర్ పోలీసులు రెండు గంటల వ్యవధిలోనే వారిని గుర్తించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు తెలిపిన ప్రకారం ఈనెల 23 న రాత్రి 9 గంటల సమయంలో చెరబండరాజునగర్ నివాసి తనుష్(3) బాలానగర్ మెయిన్ రోడ్డులోని బీబీఆర్ ఆసుపత్రి వద్ద ఏడుస్తూ బాలానగర్ పెట్రో కారు 1 పోలీసు సిబ్బందికి కనిపించాడు. బాలుడిని బాలానగర్ పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లారు. బాలుడి ఫోటోను స్థానికంగా ఉన్న అన్ని కాలనీ అసోసియేషన్ వాట్సప్ గ్రూపుల్లో పోస్ట్ చేశారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు రాత్రి 11 గంటలకు బాలానగర్ పోలీసు స్టేషన్ కు వెళ్లారు. బాలుడిని బాలానగర్ పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఇదే రోజు గిరినగర్ కు చెందిన రావి రోహిత్(10) రాత్రి 8 గంటల సమయంలో ఇంట్లో నుండి తప్పిపోయాడు. తల్లిదండ్రులు తక్షణమే బాలానగర్ పోలీసు స్టేషన్ కు వెళ్ళి బాలుడికి సంబంధించిన ఫోటో అందించారు. బాలుడి ఫోటోను పోలీసులు చుట్టుపక్కల పోలీసు స్టేషన్ లకు మిస్సింగ్ కేసు కింద పంపించారు. రాత్రి సుమారు 10 గంటల సమయంలో సంబంధిత ఫోటోలో ఉన్న బాలుడు కనిపించాడని జగద్గిరిగుట్ట పోలీసులు బాలానగర్ పోలీసులకు సమాచారం అందించారు. బాలుడిని తల్లిదండ్రులకు బాలానగర్ పోలీసులు క్షేమంగా అప్పగించారు. తప్పిపోయిన మైనర్ బాలలను అతితక్కువ సమయంలో గుర్తించి పట్టుకోవడం పట్ల తల్లిదండ్రులు బాలానగర్ పోలీసుల పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో తప్పిపోయిన పిల్లలు అసలు దొరుకుతారో లేదో తెలియని భయం, అయోమయంలో ఆందోళన చెందుతూ వెతుకులాడుతున్న సమయంలో పోలీసులు చురుకుగా స్పందించి ఆచూకీ కోసం చేసిన ప్రక్రియ ద్వారా పిల్లలు దొరకడం ఎంతో హర్షించదగ్గ విషయమని కన్నీటితో ఆనందాన్ని తల్లిదండ్రులు వ్యక్తం చేశారు.

## చెరబండరాజు నగర్ లో మాల జంగాల స్మశాన వాటికలో పనులు ప్రారంభం



**బాలానగర్, మే 24 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండరాజు రాజు నగర్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో బాలానగర్ డివిజన్ పరిధి చెరబండ రాజు నగర్ లో ఉన్న మాల జంగం కులస్తుల స్మశాన వాటికలో మౌలిక వసతుల పనులను శనివారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ నేపథ్యంలో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సంచార జీవితం వలన, వారు చేపట్టిన వివిధ వృత్తుల వలన రక రకాల పేర్లు వారికి వొచ్చి వుండొచ్చు. వీరు తమ కళా ప్రదర్శనలో వుపయోగించే 'బుడిగ' అనే వాద్య పరికరాన్ని బట్టి వారికి 'బుడగ' జంగాలనే పేరు వచ్చిందని భావించాలని బుడగ జంగాలు నివశించే ప్రాంతాన్ని బట్టి, వారి స్వభావాన్ని బట్టి తిరిగి వరిని 'పూర జంగాలు, గణాయత జంగాలు, ఈతముక్కల జంగాలు, శివ జంగాలు, శ్రీ లేదా సిరి జంగాలు, పిరికి జంగాలు అనే విభజన వీరి పరంగా వచ్చిందని స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవించే వారిని 'పూర' లేదా 'గణాయత' జంగాలని అంటారు. వారు ప్రధానంగా శైవ భక్తులే కాక ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైల క్షేత్రం పేరు వారి పాత పేరులో వుంటుంది. 'శివ జంగాలు', 'శ్రీ జంగాలు', 'సిరి జంగాలు' అనే పేర్లు ఆ వారి మతాన్ని సూచించేవే! వారు పిరికివారనే అభిప్రాయం యితరులలో వుండడం వలన 'పిరికి జంగాలు' అని వాడుకలోకి వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమం జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం ఏఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి,పంజా రాంచందర్ ముదిరాజ్,మొహమ్మద్ ఖాజా,దేవులపల్లి కృష్ణమూర్తి, ఎన్.వి.రత్నం, ప్రేమ్ కుమార్, చెరబండ రాజు నగర్ అధ్యక్షులు సంద్ర సునీల్ కుమార్, సిహెచ్ సాగర్, కె.యాదగిరి, మాల జంగం సభ్యులు అమర్ నాథ్ యోగేష్, గౌడి వీరేశం, గౌడి చిరంజీవి, గౌడి కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణిగా డాక్టర్ విజయనిర్మల

**బాలానగర్, మే 24 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన వైద్యాధికారిణిగా డాక్టర్ విజయనిర్మల (డిప్యూటీ సివిల్ సర్జన్) బాధ్యతల స్వీకరించారు. శుక్రవారం వినాయక నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయుష్ డాక్టర్ శ్రీదేవి పీహెచ్ఎన్ రాములమ్మ, సూపర్ వైజర్ రవికుమార్ కలిసి డాక్టర్ విజయ నిర్మలను సన్మానించి, శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయనిర్మల మాట్లాడుతూ బాలానగర్ ఆరోగ్య కేంద్రం పరిధిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గర్భిణులకు అందుబాటులో ఉంటూ సరైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం, ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు.

## పహల్గాంలో తీవ్రవాదులతో వీరోచిత పోరాటం చేసి విజయగర్వంతో స్వస్థలానికి చేరిన వీర జవాన్

**శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికిన చిన్ననాటి మిత్రులు**



**కూకట్ పల్లి, మే 24 (ప్రజా జ్యోతి) :** ప హ ల్గా ం లో సింధూర్ ఆపరేషన్ సైనికులతో కలిసి పనిచేసిన మన భారత దేశ సైనికుడు సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, నర్మెట గ్రామానికి చెందిన బందారం రాజు ఇటీవల పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో అజేయుడుగా నిలిచి విజయగర్వంతో స్వస్థలానికి శనివారం శంషాబాద్ విమానాశ్రయానికి విచ్చేసిన రాజును తన చిన్ననాటి స్నేహితులు పంతం వెంకటేష్, సుద్దాల లింగారెడ్డి పూల బొకే అందించి చాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రదేశాలను చూడడానికి పర్యాటక సందర్శకులు వస్తుంటారు. దీనిని ఆసరాగా తీసుకుని ఉగ్రవాదులు దాడికి తెగబడి అమాయకులను పొట్టన పెట్టుకున్నారు. ఇది ఉత్తర భారతదేశం, జమ్మూ కాశ్మీర్, అనంతనాగ్ జిల్లాలో ఉన్న అనంతనాగ్ నగరానికి 45 కి.మీ దూరంలో, లిడ్డర్ లోయలో, లిడ్డర్ నది ఒడ్డున, హిమాలయాలలో 7200 అడుగుల ఎత్తులో ఉంది. పహల్గామ్ ప్రసిద్ధ పర్యాటక కేంద్రం, హిల్ స్టేషన్. ఇది అమర్‌నాథ్ యాత్రకు ప్రారంభ స్థానికంగా ఉంది. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుండి వేలాది మంది పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. 2025లో ఉగ్రదాడి పహల్గామ్ ఉగ్రదాడికి సంబంధించిన కీలక ఆధారాలను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐ సేకరిస్తోంది. బైసరన్ లోయలో పర్యాటకుల ఫోటోలు, వీడియోలు తీసే స్థానిక వీడియోగ్రాఫర్ ఉగ్రదాడి ఘటన మొత్తాన్ని వీడియోలు తీసినట్లు ఎన్ఐఏ వర్గాల సమాచారం. వాటిని విశ్లేషిస్తున్న దర్యాప్తు అధికారులు ఉగ్రవాదులను వారికి సహకరించిన స్థానికులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.



# సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

**నారాయణఖేడ్ శాసనసభ్యులు పి సంజీవరెడ్డి**

**కల్హే ర్. 24.మే. ప్రజా జ్యోతి :** ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. కల్హే ర్ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన గుర్రపు భాగ్యలక్ష్మికి మంజూరైన రూ.56 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. శాసనసభ్యులు మాట్లాడుతూ.. పేదల ప్రజలకొరకు వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో దోహదపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గొప్ప వరమని. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి సౌకర్య వంతమైన ముఖ్యమంత్రి సహా నిధిని ఎల్లవేళలా అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు రమేశ్, బాలరాజు, సాయిలు పాల్గొన్నారు.

# ఘనంగా జనంపల్లి మధుసూదన్ రెడ్డి ప్రథమ వర్ధంతి

**నివాళులర్పించిన పలువురు నేతలు**

**కూకట్ పల్లి, మే 24 (ప్రజా జ్యోతి) :** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి సోదరుడు జనంపల్లి మధుసూదన్ రెడ్డి ప్రథమ వర్ధంతి కొత్తపల్లి గ్రామం, వనపర్తి జిల్లా లో కురుమూర్తి స్వామి దేవాలయ మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, చిల్డ్రన్ వెల్ఫేర్ చైర్మన్ సీత దయాకర్, అరవింద్ రెడ్డి, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, స్థానిక వివిధ పార్టీల నాయకులు పాల్గొని మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జె పురేందర్ రెడ్డి, జే భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు, మిత్రులు, అధిక సంఖ్యలో పాల్గొని నివాళు లర్పించారు.

## ఏడు వారాలుగా దొంతన్ పల్లి వెంకటేశ్వర దేవాలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించిన గోపులారం గ్రామ మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్

**శంకర్ పల్లిటీ మే 24. (ప్రజా జ్యోతి) :** శంకర్ పల్లి మండలం పరిధిలోని దొంతన్ పల్లి శివారులో గల వెంకటేశ్వర దేవాలయంలో మండలంలోని గోపులారం గ్రామ మాజీ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షుడు పొడవు శ్రీనివాస్ ఏడు వారాలు పాటు ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయానికి వచ్చే భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించేవారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ భోజన కార్యక్రమాన్ని ప్రతి శనివారం ఎవరో ఒక భక్తుడు నిర్వహించేలా చూస్తామని చెప్పారు. తాను ఏడు వారాలపాటు వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో వచ్చిన భక్తులకు ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించానని తెలిపారు. వెంకటేశ్వర స్వామి కృపతో దాతలు ముందుకొచ్చి ఈ అన్నదానాన్ని ఎల్లప్పుడూ కొనసాగించాలని కోరాడు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**కూకట్ పల్లి, మే 24 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో రోడ్డు నంబర్ 3 సి బ్లాక్, 3 బి బ్లాక్, 4 బి బ్లాక్, 15 బి బ్లాక్ లలో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరేకపూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బస్తీ లోని సిసి రోడ్ల నిర్మాణ పనులను శ్రీధర్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పాపి రెడ్డి నగర్ బస్తీలో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్న అధికార సిబ్బంది కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా అధికార సిబ్బంది ఒకరికి ఒకరు సహకరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాపిరెడ్డి సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, యాదగిరి మేస్త్రి, షమీమ్ పాషా,



అక్కిరెడ్డి, దామోదర్ రెడ్డి, అరుణ్ పంతులు, రఘుమా రెడ్డి, రాము గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, నర్సింహారెడ్డి, జగదీష్ ప్రసాద్, సర్వర్, మీన, వసంత దేవి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారుతున్న మారని పేదల బతుకులు

- **కష్ట జీవులకు అండగా ఉండేది ఎర్ర జెండానే**
- **సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి**

**చేవెళ్ల మే 24(ప్రజా జ్యోతి):** స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తి కావస్తున్న ప్రభుత్వాలు ఎన్ని మారిన పేదల బతుకులు మారడం లేదని సిపిఐ పార్టీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని బస్తేపూర్ గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ మహాసభ కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి ఒగ్గు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ... దేశంలో రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన పేదవాళ్ల బ్రతుకులు మాత్రం మారడం లేదని అన్నారు. రోజు రోజుకు సామాన్య ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ప్రభుత్వాలు వారి యొక్క తలసరి ఆదాయం పెరిగి దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. పేదలపై పన్నుల భారం పెరుగుతుందని నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని మండి పడ్డారు. చేవెళ్ల మండల పరిధిలో ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లు గుంతలతో అధ్వానంగా ఉన్నాయని రోడ్లు బాగు చేయించాలని గ్రామాలలో పాలన వ్యవస్థ కుంటుపడిందని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల



నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**బస్తేపూర్ సిపిఐ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక**

సిపిఐ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా ఒగ్గు సత్యనారాయణ కార్యదర్శిగా పి జంగయ్య సభ్యులుగా లక్ష్మి రాజేష్ సంధ్య సావిత్రి వెంకట్ రెడ్డి అనంతయ్య నర్సింలు వెంకటయ్య, గుండాల గ్రామ శాఖ కార్యదర్శిగా సాయిలు, సహాయ కార్యదర్శిగా సత్తయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల పాల్గొన్నారు.

# పొద్దుటూరు గ్రామ శివారులో గల మైసమ్మ దేవాలయాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు.




**శంకర్ పల్లిటీ మే 24:( ప్రజా జ్యోతి:** శంకర్ పల్లి మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామ శివారులో పొద్దుటూరు శంకర్ పల్లి రోడ్డు పక్కన గల ఉన్న మైసమ్మ దేవాలయాన్ని శుక్రవారం నాడు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న పొద్దుటూరు గ్రామస్తులు ఆలయ పరిసరాలకు వెళ్లి చూడగా, ఆలయం పూర్తిగా జెసిబి తో ధ్వంసం చేసినట్టు ఉందని నిర్ధారించుకొని, మోకిలా పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే మోకిలా పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. మోకిలా పోలీసులు మాట్లాడుతూ, నిందితులు ఎంతటి వారైనా పట్టుకొని చట్ట ప్రకారం శిక్షిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఉపేక్షించవద్దని అన్నారు. ఆలయాన్ని కూల్చడం అంటే హిందువుల మనోభావాలు దెబ్బతీయటమే అని వాళ్లు అన్నారు. దేవాలయాన్ని కూల్చిన నిందితులను పట్టుకొని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు కోరారు.

# సైబరాబాద్ సిపిఓ వద్ద ట్రాఫిక్ సమీక్ష సమావేశం

**సిపి ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్ ఐపీఎస్**



**శేరిలింగంపల్లి,24 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ జె టీ. సిపి ట్రాఫిక్ డాక్టర్ గజారావు భూపాల్, ఐపీఎస్, ఇతర ట్రాఫిక్ అధికారులతో కలిసి సైబరాబాద్ సిపి కార్యాలయంలో ట్రాఫిక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ కమిషనరేట్ అంతటా ట్రాఫిక్ నియంత్రణ, అమలు వ్యూహాలు,ప్రమాద నివారణను బలోపేతం చేయడంపై సమావేశం దృష్టి సారించింది.ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్థిరమైన మూల్యాంకనం,మెరుగుదలలను నిర్ధారించ దానికి రెండు ట్రాఫిక్ విభాగాలతో నెలవారీ సమీక్ష సమావేశాల అవసరాన్ని జాయింట్ పోలీస్ కమిషనర్ నొక్కి చెప్పారు. సమావేశంలో ఈ క్రింది అంశాలను చర్చించారు.జనవరి నుండి ఏప్రిల్ 2024 మరియు 2025 వరకు ప్రమాద డేటా యొక్క వివరణాత్మక విశ్లేషణ జరిగింది. ఔటర్ రింగ్ రోడ్ తో సహా ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను తరచుగా జరిగే ప్రమాదాల ఆధారంగా బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించారు.మరణాలను తగ్గించడానికి ఈ బ్లాక్ స్పాట్‌ల వద్ద సరైన సూచికలు మరియు భద్రతా చర్యలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు పాదచారుల సంబంధిత ప్రమాదాల పెరుగుదలను గమనించి, తీవ్రంగా చర్చించారు. పాదచారుల క్రాసింగ్‌లను మెరుగుపరచడానికి మరియు అవసరమైన చోట బారికేడ్‌లను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి.పాదచారుల రాకపోకలకు మద్దతుగా జంక్షన్లలో సిగ్నల్ సమయాలను సర్దుబాటు చేస్తారు. పాదచారుల మరణాలను తగ్గించడానికి జీబ్రా క్రాసింగ్‌ల వద్ద కఠినమైన అమలును నిర్ధారించడం జరుగుతుంది. తప్పు వైపు డ్రైవింగ్ ఉల్లంఘనలను సమీక్షించారు మరియు కాంటాక్ట్ మరియు నాన్-కాంటాక్ట్ సంఘటనలుగా విభజించారు.పునరావృత ప్రదేశాలు, నేరస్థులను గుర్తించడానికి పోలీస్ స్టేషన్ వారీగా మరియు నెలవారీగా డేటాను విశ్లేషించారు. నిఘా,ట్రాఫిక్ పర్యవేక్షణను మెరుగుపరచడానికి సి సి టీవీ కెమెరా పనితీరును సమీక్షించారు. కొత్త కెమెరా సంస్థాపనలు అవసరమయ్యే ప్రదేశాలను గుర్తించి ప్రాధాన్యత ఇవ్వబడ్డాయి జంక్షన్లు,ఫుట్‌పాత్‌ల సమీపంలో అక్రమ నిర్మాణాలు,రోడ్డు పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించడానికి గుర్తించారు. ముఖ్యంగా రద్దీగా ఉండే ప్రాంతాలలోని ఫుట్‌పాత్‌ల నుండి ఈ ఆక్రమణలను తొలగించాలని జిహెచ్ఎంసి తో సమన్వయంతో సూచించారు.అధిక ట్రాఫిక్ ఉన్న ప్రాంతాలలో పార్కింగ్ వ్యవస్థలను మెరుగుపరచడానికి మరియు లేన్ క్రమశిక్షణను ప్రోత్సహించడానికి చర్చలు జరిగాయి.అధిక సాంద్రత ఉన్న ప్రాంతాలలో సజావుగా ట్రాఫిక్ ప్రవాహాన్ని నిర్ధారించడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి.సమావేశంలో జె.టి. సి పి, ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్,రోడ్ సేఫ్టీ డిసిపి ఎల్.సి.నాయక్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ గుణశేఖర్, మేడ్చల్ ట్రాఫిక్ ఏడీసీపీ వీరన్న, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ కె. సత్యనారాయణ, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ ఎ.బాలాజీ, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్, బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ ఎస్. శ్రీనివాసులు,మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డితో పాటు ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# నిరుపేదల కోసమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**చేవెళ్ల మే 24(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కోసం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం పామెన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ముగ్గు వేయించి భూమి పూజ చేసి ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 60 గజాలలోపు ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని దశలవారీగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందిస్తుంది అన్నారు. గ్రామంలో లబ్ధిదారులు ప్రతి ఒక్కరు ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఎర్ర గోపాల్ యాదవ్, విజయ్, యాదయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి





**జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

**శామీర్ పేట్, మే 24,(ప్రజాజ్యోతి):** అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అన్నారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి, కేశవరంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని పరిశీలించి, అకాల వర్షాల నుండి అన్ని ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. ధాన్యాన్ని రైస్ మిల్లులకు మారాలని, ఓపీఎంఎస్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెంటనే అదనపు వాహనాలను అందించాలని వరి రవాణా కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై శాఖ డిఎం సుగుణ బాయి, డీసీఎస్ఓ, తహశీల్దార్, డీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# సీఐఎస్ఈ ఆధ్వర్యంలో టీఓటీ సర్టిఫికేషన్ కోర్సు

**హైదరాబాద్, మే 24 (ప్రజా జ్యోతి):** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్‌మెంట్(ఐఎస్‌టీఎం), కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రెనింగ్(డీఓపీటీ)లతో కలిసి సీబీఎస్ఈ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్(టీఓటీ) సర్టిఫికేషన్ కోర్సు నగరంలోని ద గౌడియం స్కూల్లో శనివారం ప్రారంభమైనట్లు గౌడియం స్కూల్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ కీర్తిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం 2020 ఫ్రేంవర్క్ ప్రకారం ఉపాధ్యాయులు సీఈఎస్ఈ రిసోర్స్ పర్సన్లుగా పనిచేసేందుకు ఈ టీఓటీ కోర్సు ఉపయోగ పడుతుందన్నారు. ఏపీ, తెలంగాణల నుంచి 76 మంది హాజరైనట్లు తెలిపారు. రిసోర్స్ పర్సన్లు డీఓపీటీ మాజీ డైరెక్టర్, ఐఎస్‌టీఎం ఫ్యాకల్టీ అయిన మెలోయ్ సన్యాల్, కేరళ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్(కెఐసీఎంఏ) మాజీ డైరెక్టర్ ప్రొ.డాక్టర్ బీఆర్ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

# తొలి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్‌ను ప్రారంభించిన ఆప్ట్రోనిక్స్



**హైదరాబాద్, మే 24 (ప్రజా జ్యోతి):** భారత దేశంలో అతిపెద్ద ఆపిల్ ప్రీమియం రీ సెల్లర్ అయిన ఆప్ట్రోనిక్స్ తెలంగాణలో తన తొలి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్‌ను హైదరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌లో ప్రారంభించినట్లు ఆప్ట్రోనిక్స్ వ్యవస్థాపకుడు సుతీందర్ సింగ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ స్టోర్‌లో ఆపిల్ అధీకృత సర్వీస్ సెంటర్ ఉందన్నారు. ప్రత్యేక మైన ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా, స్టోర్‌ను సందర్శించే కస్టమర్లు తాజా ఐఫోన్‌లు, మ్యాక్‌బుక్‌లు, ఐప్యాడ్‌లు, ఉపకరణాలతో సహా ప్రతి ఉత్పత్తిపై కనీసం 12 శాతం తగ్గింపును పొందవచ్చన్నారు. ఆప్ట్రోనిక్స్ సీఈఓ మేఘనా సింగ్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ సర్వీస్ సెంటర్, ప్రత్యేకమైన ప్రారంభోత్సవ ఆఫర్లతో తమ కస్టమర్ల కోసం యాపిల్ కొనుగోలు, యాజమాన్య అనుభవాలను పెంచడానికి సంతోషిస్తున్నామన్నారు. ఇనార్బిట్ మాల్‌లోని కొత్త స్టోర్ అత్యాధునిక ఆపిల్ ఉత్పత్తులకు కేంద్రంగా మాత్రమే కాకుండా, సౌకర్యవంతమైన సేవ, నిపుణుల సలహా కోసం గమ్యస్థానంగా కూడా పనిచేస్తుందన్నారు. మొదటి ఐఫోన్‌ను కొనుగోలు చేయాలని అకుంటున్నా లేదా పాత మ్యాక్‌బుక్‌ను విక్రయించాలని అనుకుంటున్నా ఆప్ట్రోనిక్స్ ఇనార్బిట్ అందుబాటులో ఉంటుందన్నారు.

# సబ్సిడీ పై జనుము, జీలుగ విత్తనాలు

**శామీర్ పేట్, మే 24,(ప్రజాజ్యోతి)** ప్రభుత్వం 50శాతం సబ్సిడీ పై అందిస్తున్న జనుము, జీలుగ విత్తనాలు అవసరమున్న ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలని శామీర్ పేట్ మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు.శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనుము 40కిలోల బస్తా రూ. 5020 ఉండగా 50శాతం సబ్సిడీ పోను 2510రూపాయలు చెల్లించాలన్నారు. జీలుగ 30కిలోల బస్తా ధర రూ. 4276 ఉండగా రూ. 2138 రాయితీ పై అందజేయడం జరుగుతుందన్నారు.

## రాంగ్ రూట్లో వెళ్లి ప్రమాదం.. వ్యక్తి మృతి

**చేవెళ్ల మే 24(ప్రజా జ్యోతి):** రాంగ్ రూట్లో వెళ్లి లారీ కింద పడి వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 23వ తేదీన సాయంత్రం 7:30 సమయంలో వికారాబాద్ నుండి చేవెళ్లవైపు వస్తున్న పరిగి మండలం ఎర్రగడ్డ పల్లి గ్రామానికి చెందిన రాజాపురం దేవరాజు తండ్రి ఎల్లయ్య వయసు 49 సంవత్సరాలు మిర్జాగూడ గేటుకు సమీపంలో గల టర్నింగ్ వద్ద రాంగ్ రూట్లోకి వచ్చి ఎదురుగా వస్తున్న లారీకి ఢీకొని తలకు శరీర భాగాలకు తీవ్రంగా గాయాలు అయి అక్కడికక్కడే మరణించాడు. గదులకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### పిసిసి అధ్యక్షునికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ గౌడ్



**చేవెళ్ల మే 24(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మహేష్ కుమార్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## డబుల్ బెడ్ రూమ్ లో మెయింటెనెన్స్ ఖర్చు 600 ఇవ్వాలి స్థానిక వ్యక్తి

### మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు..

**శంకర్ పల్లి మే 24 (ప్రజా జ్యోతి ):** శంకర్పల్లి పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ లో ప్రతి ఒక్కరు నెలకి 600/- ఇవ్వాలని ఫ్లెక్సీ కట్టి అందరిని భయ భ్రాంతులకి గురి చేసినందుకు గాను, మరియు అందులో సభ్యుడు కాకపోయినా కూడా డబల్ బెడరూం కాలనీ లోకి వెళ్లి ప్రతీ ఇంటి వాళ్ళు 600/- మైంటెనెన్సు కట్టాలని ఖురేసి బెదిరింపులు చేస్తున్నాడని తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ శనివారం నాడు మున్సిపాలిటీ తో ఎలాంటి సంబంధాలు లేవని అలాంటి ఫ్లెక్సీలు మేము కట్టలేదని స్థానిక ఖురేషి అనే వ్యక్తి ఫ్లెక్సీలు కట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ ఖురేసి పైన పోలీస్ స్టేషన్లో పిటిషన్ దాఖలు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు..

## గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగపరచుకోవాలి

### న్యాయమూర్తి జూనియర్ సివిల్ జడ్జ్ హేమలత



నర్సాపూర్(ప్రజాజ్యోతి)గ్రామీణ ప్రాంత ప్రజలు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగపర్చుకోవాలని జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి హేమలత పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర, మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం నర్సాపూర్ కోర్టులో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటుచేసి వివిధ మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎస్సైలు, అగ్రికల్చర్ అధికారులు, గ్రామ ప్రత్యేక కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హేమలత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద ప్రజలకు కోర్టు సమస్యలు తలెత్తినప్పుడు న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేనివారు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ కోర్టును ఆశ్రయించి సమస్యలకు పరిష్కార మార్గానికి అనుగుణంగా సరైన సాక్షాలను ప్రవేశపెట్టి ఉచిత న్యాయ సహాయాన్ని పొందాలన్నారు. అదేవిధంగా మండల స్థాయి అధికారులు గ్రామాలలో రైతులకు సీజన్లో ప్రభుత్వం ద్వారా వచ్చేటటువంటి సీడ్స్ కానీ, ఎరువులు కానీ సకాలంలో అందే విధంగా చూడాలి. మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అట్టి ప్రమాదానికి పాల్పడ్డ వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగులైన, ప్రజాప్రతినిధులైన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించారు. సమావేశంలో న్యాయవాదులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, ప్రత్యేక కార్యదర్శులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం. మహేందర్ యాదవ్

**చిన్నకోడూర్ ,మే 24 (ప్రజాజ్యోతి):** పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం. మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలనీ ఆయన సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ మరో పదేండ్ల అధికారంలో ఉండాలని మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పరశురాములు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి సలీం, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటి, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు నమండ్ల వినోద్, యూత్ కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, సీనియర్ నాయకులు గుడిమల్ల మల్లేశం, రాజ వర్ధన్ రెడ్డి, దూది మల్లారెడ్డి, గొట్టిపర్తి చందు, నక్కరాజు, వేణు, శేషు, కొమ్మరాజుల చందు, కొమరాజుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు

**చేర్యాల,మే 24(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణకేంద్రంలో సీడ్స్ %౬% ఫర్టిలైజర్ షాప్ లలో తనిఖీలు నిర్వహించారు చేర్యాల సీఐ శ్రీను, మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, ఏఈఓ ప్రవీణ్, రవళి,ప్రొబెషనర్ ఎస్ఐ సమత. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యుకులిద్దరిని బలిగొన్న రోడ్డు ప్రమాదం

**యాచారం, మే 24 (ప్రజాజ్యోతి):** రహదారుల్లో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలతో నిత్యం ఎక్కడో ఓ చోట నెత్తురొడుతు నిండు ప్రాణాలను రోడ్డు ప్రమాదాలు కబలిస్తున్నాయి. శనివారం యాచారం ఠాణా పరిధిలో ఈ రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కడ్తాల్ మండలం, పల్లె చెల్కతండాకు చెందిన విస్లావత్ అశోక్ (22) నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం దంజీలాల్ తండాకు చెందిన రమావత్ అరుణ్ (24) వీరు ఇరువురు పల్లె చెల్క తండాలో బంధువుల ఇంట్లో జరిగే విందులో పాల్గొనడానికి నగరం నుండి బైక్ పై బయలుదేరారు. ఇంతలోనే మండల కేంద్రంలోని తిరుమలేశుని గుట్ట వద్దకు చేరుకున్న బైకును గుర్తు తెలియని వాహనం డి కొట్టడంతో విస్లావత్ అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. రమావత్ అరుణ్ కు బలమైన గాయాలవ్వడంతో వెంటనే చికిత్స నిమిత్తం అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో అరుణ్ మార్గమధ్యలోనే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ స్పష్టం చేశారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని ఎమ్మెల్యే...



**కంటోన్మెంట్/ సికింద్రాబాద్ మే. 24 (ప్రజా జ్యోతి):** సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తహసీల్దార్ కార్యాలయ పరిధిలోని 44 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి 26, షాదీముబారక్ 18 ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే లబ్దిపొందిన వారు తమ పరిసరాలలోని అర్హులైన వారు లబ్ధిపొందే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు జరిగేలా అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు టి.మహేశ్వరి, కుర్మ హేమలత, తహసీల్దార్ పాండు నాయక్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, నాయకులు శ్రీహరి, కిషోర్, ఏసూరి మహేష్, నరేందర్, నాగులు, ఆరీఫ్, ప్రేమ్ కుమార్ ఆంజనేయులు, శేఖర్, మహేష్, లక్ష్మీపతి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిలుగు మరియు జనుము విత్తనాల పంపిణి కార్యక్రమం

**చేర్యాల,మే 24(ప్రజాజ్యోతి):** చేర్యాల మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ ఆధ్వర్యంలో జిలుగు మరియు జనుము విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా భోగేశ్వర్ మాట్లాడుతూ జిలుగు ,జనుము విత్తనాలు తీసుకోవాలంటే రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని చేర్యాల రైతు వేదికలో పర్మిట్ పొంది తరువాత రైతు సేవ కేంద్రంలో సబ్సిడీ లో జిలుగు 30 కిలోల ఒక్కో బస్తా రూ. 2142 మరియు జనుము 40 కిలోల ఒక్కో బస్తా 2510 ధర చెల్లించి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవళి ,అగ్రోస్ సేవ కేంద్రం ప్రతినిధి పి చంద్ర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి

మండల విద్యాధికారి యాదగిరి ప్రధానోపాధ్యాయులు సాంబయ్య

**వెల్దుర్తి ప్రజా జ్యోతి మే 24:** వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు కెపాసిటీ బిల్డింగ్ ట్రెనింగ్ (వృత్యంతర శిక్షణ) ను ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఐదు రోజులపాటు శిక్షణను నిర్వహించగా, శనివారం శిక్షణ కార్యక్రమం ముగించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి యాదగిరి వ్యవహరించగా, ఏడు మంది రిసోర్స్ పర్సన్లు వివిధ అంశాలపై ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు శిక్షణను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ కూడా ట్రెనింగ్ లో నేర్చుకున్న వివిధ అంశాలను తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లిన అనంతరం ఆచరించాలని విద్యార్థులలో అభ్యసన ఫలితాలు పెంపొందించాలని మరియు ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో విద్యార్థుల



నమోదును పెంపొందించాలని విద్యాధికారి యాదగిరి మరియు ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలములోని ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాల ఉపాధ్యాయులు మరియు మండల రిసోర్స్ పర్సన్ లు చిరంజీవి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నవీన్ కుమార్, లింగం మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.

## అమరులైన జవాన్లకు నివాళి



**నంగునూరు( ప్రజా జ్యోతి:** నర్మెట గ్రామంలో శనివారం ఉపాధ్యాయులు పహల్గాం ఉగ్రదాడిలో అమరులైన భారత పౌరులు, అమర జవాన్ల కు నివాళులర్పిస్తూ శాంతి ర్యాలీ నిర్వహించారు. మండల స్థాయిలో ఉపాధ్యాయులకు నర్మెట ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శిక్షణలో భాగంగా శనివారం మధ్యాహ్నం భోజన సమయంలో మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరూ త్రివర్ణ పతాకాలు చేత పట్టుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అమరులైన పౌరులు, సైనికులకు నివాళులర్పిస్తూ పాటలు పాడారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశభక్తిని పెంచుకోవాలని సూచించారు

## వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**రాయపోల్ మే 24 ప్రజా జ్యోతి**



అకాల వర్షం వల్ల కొనుగోలు కేంద్రాల్లో తడిసి మొలకెత్తిన వరి ధాన్యాన్ని రైతులకు ఇబ్బందులు లేకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని వడ్డేపల్లి మాజీ సర్పంచ్ అయ్యగార్ల చిరంజీవి అన్నారు. శనివారం రాయపోల మండలం వడ్డేపల్లిలో మొలకలు వచ్చిన వడ్లను చూపించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొలకలు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు నష్టం లేకుండా చూడాలన్నారు

## పూర్తి అయిన ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ

**చేర్యాల మే 24 (ప్రజాజ్యోతి):** చేర్యాల మండలం లోని ముస్త్యాల గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఐదు రోజుల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసాయి. ఈ శిక్షణ రాబోయే విద్యా సంవత్సరంలో ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిలో చేయబోయే కార్యక్రమాలు, బోధించే అంశాలు తెలుగు ,ఆంగ్లము, గణితము మరియు పరిసరాల విజ్ఞానం వాటి అమలు పై ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.చివరి రోజు శిక్షణ ముగింపు కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రచ్చ కిష్టయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా విద్యాధికారి ఇ.శ్రీనివాసు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ సంవత్సరం విద్యాశాఖలో వ్యవస్థ అభివృద్ధి కొరకు డైరెక్టర్, డిఇఒ స్థాయి నుండి ప్రాథమిక ఉపాధ్యాయుల వరకు వృత్యంతర శిక్షణ ఇవ్వడం జరిగిందని,వృత్యంతర శిక్షణ వ్యవస్థలో వస్తున్న నూతనమైన మార్పుల కనుగుణంగా రూపొందించడం జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరంలో దానికనుగుణంగా బోధన చేసి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, మండలంలో వేసవి సెలవులలో ఉపాధ్యాయులు తాము పనిచేస్తున్న గ్రామంలో పాఠశాలల అభివృద్ధి కొరకు మరియు విద్యార్థుల నమోదు పెంచేందుకు స్వచ్ఛందంగా ముందస్తు బడిబాట నిర్వహించడం అభినందనీయమని, మండలంలో నిర్వహించిన ముందస్తు బడిబాట కార్యక్రమం రాష్ట్రానికి ఆదర్శమైందని తెలిపారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.




## మహిళల సంక్షేమానికి ప్రత్యేక నిధులు

**వెల్దుర్తి ప్రజా జ్యోతి మే 24 :** వెల్దుర్తి మండలం లోని మహిళా సమాఖ్యల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా సెర్ప్ డీపియం మోహన్ అన్నారు. శనివారం వెల్దుర్తి మండలం లోని స్త్రీశక్తి భవన్లో నూతనంగా మండల సమాఖ్య కార్యవర్గ ఎన్నికలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కెటాయిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజిక రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం



మహిళా సమాఖ్య మండల నూతన కార్యవర్గంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా కొండపల్లి రూప . కార్యదర్శిగా చర్ల సోనీ, కోశాధికారిగా గోగుల భాగ్యరాణి, లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో శంకరయ్య, సీసీలు, మహిళా సమాఖ్య సభ్యులు హాజరయ్యారు.



## పూర్తి అయిన శిక్షణ తరగతులు

**తొగుట మే24 (ప్రజా జ్యోతి ):** ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ పైన తొగుట మండల స్థాయి ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడికందులలో 20/05/25 నుండి 24/05/25 జరిగింది. శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎంఈఓ నరసయ్య మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలను పెంచడానికి ఇట్టి వృత్యంతర శిక్షణ చాలా బాగా ఉపయోగపడుతుందని తెలిపారు ఇక్కడ నేర్చుకున్న అంశాలను తమ తమ పాఠశాలలలో విద్యా బోధన జరిగేటప్పుడు ఉపయోగించుకోవాలని తద్వారా పిల్లల అభ్యసన సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ సంవత్సరం అన్ని పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని మరియు ప్రాథమిక పాఠశాలన్నీ కూడా ఆంగ్ల మాధ్యంలో ఉన్నాయి కావున విద్యార్థులలో ఆంగ్లభాష ప్రావీణ్యతను పెంచాలని సూచించారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అంజి రెడ్డి గారు మాట్లాడుతూ పాఠశాలల్లో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన జరపాలని విద్యార్థులందరూ కనీస విద్యాసామర్థ్యాలు వచ్చేలా చూడాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఎస్ ఆర్ పి జి సత్యనారాయణ, రామచంద్రారెడ్డి రాములు వెంకట నరసింహులు సురేందర్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు

## రాయపోల్ మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**రాయపోల్ మే 24 ప్రజా జ్యోతి:** రాయపోల్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఇందులో భాగంగానే ఆక్సికేర్ ఆస్పత్రి సిబ్బంది. డాక్టర్లు ఉదయం గ్రామానికి చేరుకొని పంచాయతీ కార్యాలయం వద్ద రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 190 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆక్సిర్ కేర్ వైద్య సిబ్బంది మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మరింత వైద్య సేవలను మెరుగుపరిచేందుకు గ్రామ గ్రామాన ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఆయా గ్రామాల ప్రజలు. రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని రకాల వైద్య జబ్బులకు గ్రామాల్లోకి వచ్చి ప్రజలకు పరీక్షలు నిర్వహించి అక్కడనే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కాగా వైద్య శిబిరంలో డాక్టర్ రోహిత్ రెడ్డి. డాక్టర్ రంజిత్. మార్కెటింగ్ శ్రావణ్. కార్తీక్. ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు అమ్మే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం

**రైతులు ఏ షాపులో కొన్న బిల్ తప్పకుండా తీసుకోవాలి**

**కుళ్ళ, విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు**

**హుస్నాబాద్ సీఐ కొండ్ర శ్రీనివాస్**



**హుస్నాబాద్, మే 24 (ప్రజా జ్యోతి):** నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులతో రైతులను మోసం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అని హుస్నాబాద్ సీఐ కొండ్ర శ్రీనివాస్ అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో ఉన్న సీడ్స్, ఫర్టిలైజర్ షాప్ లో ఎస్ఐ మహేష్, ప్రొబిషనరీ ఎస్ఐ నవీన్, మండల వ్యవసాయ అధికారి శ్రేయ తోకలిసి తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్, ఫర్టిలైజర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఎరువుల మందులు, విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా షాపు నుండి బిల్లు రసీదు తీసుకోవాలన్నారు. కుళ్ళ విత్తనాలు, విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దన్నారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందుల విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100, సంబంధిత పోలీస్ స్టేషన్ కు, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు.

## గ్రామాల విలీన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి



**హుస్నాబాద్, మే 24 (ప్రజా జ్యోతి):** అక్కన్నపేట మండలంలో ప్రస్తుతం కొనసాగుతున్న రేగొండ, గోవర్ధనగిరి, గౌరవెల్లి, చౌటపల్లి, జనగామ గ్రామాలను హుస్నాబాద్ మండలంలో విలీనంను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆయా గ్రామ ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరుతూ శనివారం హుస్నాబాద్ ఐటీసీ కార్యాలయంలో ఆర్డీఓ రామ్మూర్తికి టీఆర్ఎస్ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కొత్త మండలాల ఏర్పాటు భాగంగా ఉమ్మడి హుస్నాబాద్ మండలం లో ఉన్న అక్కన్నపేటను నూతన మండలంగా ఏర్పాటు చేశారన్నారు. అక్కన్నపేట మండలం ఏర్పాటు చేసినప్పుడు కొంతమంది నాయకులు స్వార్థంతో అధికారులను ఒత్తిడి హుస్నాబాద్ మండలానికి దాదాపు పది కీలో మీటర్ల దగ్గర లో ఉన్న గ్రామాలను నూతన%శీ%గా ఏర్పాటు చేసిన అక్కన్నపేట మండలంలో కలిపారు అన్నారు. హుస్నాబాద్ మండలానికి 10 కీలోమీటర్ల దూరంలో గ్రామాలను దాదాపు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న అక్కన్నపేట మండలంలో కలపడం వలన ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాలి అంటే ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించుకోవాలని కోరారు. అక్కన్నపేట మండలానికి దూరంలో ఉన్న గ్రామాలను హుస్నాబాద్ మండలం విలీనం చేయాలనీ కోరుతూ హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఓడితల సతీష్ కుమార్ గారు అధికారులకు ప్రతిపాదనలు పంపారని కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తరువాత హుస్నాబాద్ ప్రాంత అధికార పార్టీ నాయకులు కొంతమంది విలీన ప్రక్రియను అడ్డుకున్నట్లు ఆరోపించారు. కనీసం ఇప్పటికైనా దూరంలో ఉన్న గ్రామాలను విలీన ప్రక్రియను అడ్డుకోవద్దని కోరారు. ప్రజల ఇబ్బందులను పట్టించుకోకపోతే ప్రజల పక్షాన పోరాటం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాకాల శ్యామ్ సుందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మెదిని వెంకటస్వామి, మేకల వికాస్ యాదవ్, వెంకన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల సందడి

**మల్దకల్ మే 24(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈఓ సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మల్దకల్ గ్రామానికి చెందిన గద్వాల టీచర్ సాయన్న,కవిత దంపతులు అన్నదానం ఏర్పాటు చేయగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.



## నక్షత్ర ఈవెంట్స్ ఆధ్వర్యంలో స్నేక్ షో

**మహబూబ్ నగర్ మే 24 ( ప్రజా జ్యోతి ప్రతినిధి:** స్థానిక మయూరి ఎకో పార్క్ లో శని వారం అటవీశాఖ ఆధ్వర్యంలో నక్షత్ర ఈవెంట్స్ వారు స్నేక్ షో ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గౌరవ జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ హాజరయ్యారు. వేసవి సెలవులలో భాగంగా ప్రతి రోజు ఒక షో ఉంటుందని శని వారం స్నేక్ షో ఆదివారం మ్యాజిక్ షో నిర్వహిస్తారని ఈ సదావకాశాన్ని సందర్శకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్నేక్ షో లో భాగంగా ప్రొఫెసర్ సదశివైయ్య గారి విద్యార్థులు రాహుల్ మరియు ఇతర సభ్యులు పాముల గురించి సందర్శకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ సత్యనారాయణ, ఎఫ్ ఆర్ ఓ కమాలుద్దీన్, స్థానిక సెక్షన్ ఆఫీస్ వాసవి, నక్షత్ర ఈవెంట్స్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని కలిసిన శశికాంత్

**రాయపోల్ మే 24 ప్రజా జ్యోతి:** అల్ ఇండియా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను ఛీబ్ జి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖాలిద్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి లను శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో శనివారం హైదారాబాద్ కి వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానం పలకడం జరిగిందని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు సిద్దం శశికాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నాయకులు రాష్ట్రానికి వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అలాగే యూత్ కాంగ్రెస్ బలోపేతం చేయడానికి కావలసిన అంశాలపై చర్చించడం జరిగిందన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ పారా మెడిక్ అసిస్టెంట్ పోస్టులకు ఆహ్వానం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె. కృష్ణ.**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 24:** ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ సహ్ అభియాన్ పథకం కింద కాంట్రాక్ట్ ప్రతిపాదికన ఒక సంవత్సరం పాటు మెడికల్ ఆఫీసర్ ఎంబిబిఎస్ ఒక సంవత్సరం ల్యాబ్ టెక్నీషియన్ ఒక సంవత్సరం పారా మెడిక్ అసిస్టెంట్ పోస్టుల భర్తీలకు ఆహ్వానించినట్లు వారు తెలిపారు. మెడికల్ మొబైల్ యూనిట్ నందు భర్తీ కోసం వాక్. ఇన్ ఇంటర్వ్యూ తేదీ:30:05:2025 నాడు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో నిర్వహించనున్నట్లు డాక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె. కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్వ్యూ ను ఐ డి ఓ సి మహబూబ్ నగర్ నందు నిర్వహించబడును అందులో ప్రత్యేక బలహీన గిరిజన సమూహాలకు పివి టీజీ వాళ్లకు మాత్రమే నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఇంటర్వ్యూలో అరులైన అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కాగలరని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే కృష్ణ ఎంబిబిఎస్ డి. ఎ. తెలిపారు. మరింత సమాచారం కోసం డబుల్ డబుల్ డబుల్ డాట్. మహబూబ్ నగర్ ఎన్ఐసి.ఐఎన్ లో చూడవచ్చునని ఆయన తెలిపారు.

## ప్రేమను చాటుతు సేవ చేయాలి

**నర్వ మే 24 ప్రజా జ్యోతి :** క్రీస్తును పోలి నడుచుకొని ప్రేమను చాటుతు సేవ చేయాలని లంకాల పాస్టర్ ప్రొఫెసర్ రవి అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పాస్టర్లు శనివారం నర్వ మండలం లోని కల్వాల్ గ్రామం లోని కల్వరి ఎంబి చర్చి లో సమావేశము ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసుకున్న సమావేశం లో ఉమ్మడి జిల్లా పాస్టర్లు అందరు ఐక్యముగా ఉండాలన్నారు. ఆయా ప్రాంతాల్లో పనిచేసే 22 మంది పాస్టర్లు సమాజం గురించి చేసే పనులగురించి చర్చించుకున్నారు. ఈ సమావేశంలో ఆయా పాస్టర్లు మైఖేల్, కిరణ్ తదితరులు ఉన్నారు.



## విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల లక్ష్యం





**రాయపోల్ మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి**

**రాయపోల్ మే 24 ప్రజా జ్యోతి :** రాయపోల్ ఉన్నత పాఠశాలలో ఐదు రోజుల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ5వ రోజు శిక్షణ కార్యక్రమంలో ఉద్దేశించి ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాల గురించి ఫీడ్బ్యాక్ తీసుకుంటూ ప్రతి ఉపాధ్యాయుడు నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో చక్కగా ఉపయోగపడుతుందని తెలియపరిచారు విద్యార్థుల మానసిక స్థాయిలను బట్టి ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుడు కొత్త విధానంలో బోధన ప్రక్రియను కొనసాగించేలా ఈ యొక్క శిక్షణ కార్యక్రమం చక్కగా ఉపయోగపడుతుందని వ్యక్తపరిచారు ఇట్టి కార్యక్రమాన్ని ఉపయోగించుకున్న మీరందరూ కార్పొరేట్ విద్యార్థుల కు ఏ మాత్రం తక్కువ కాకుండా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ ద్వారా విద్యను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉపయోగించుకునేలా ఉండాలని ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందజేయడంలో ఎన్నో మెలుకువలు మనకు అందిస్తుంది దానికి తగ్గట్టుగా మన విద్యార్థులందరినీ ఎప్పటికప్పుడు మార్పు చెందేలా మన కృషి ఎప్పటికీ ఉండాలని వ్యక్తపరిచారు అలాగే కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు అభినందిస్తూ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులకు ఐదు రోజులలో అందించిన సహాయ సహకారాలు ఉద్దేశించి సన్మాన కార్యక్రమం శిక్షణ ఇచ్చిన వారికి సన్మానం చేయడం జరిగింది రాయపోల్ మండలం లోని ప్రతి పాఠశాల ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బోధన అందించాలని వచ్చే విద్యా సంవత్సరానికి ఆరంభం నుంచే ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఉపాధ్యాయులని అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొని శిక్షణ కార్యక్రమం విజయవంతం కావడంలో సిఆర్పిల బృందం సి సి ఓ లు పాల్గొని విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు

## బిజెపి వైఖరి తో సమాఖ్య వ్యవస్థకు నష్టం:సిపిఎం నాయకులు శ్రీరామ్ నాయక్

**ప్రజాజ్యోతి మే24(గద్వాల డివిజన్):** బిజెపి వైఖరితో దేశంలో సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర నష్టం జరుగుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ శ్రీరాం నాయక్ యంవి రమణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు ఏ.పరం జ్యోతి సభాధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాజ్యాంగ మౌలిక లక్షణమైన కేంద్ర రాష్ట్ర ల మధ్య సంబంధాలను బలోపేతం చేసే సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడిచే విధంగా కేంద్రం వ్యవహరిస్తున్నదని విమర్శించారు దేశం మొత్తానికి ఒక్క దక్షిణ భారత దేశం మాత్రమే 60 శాతం పన్నుల రూపంలో ఆదాయాన్ని అందిస్తున్నదని,కేంద్ర ప్రభుత్వం మాత్రం దక్షిణాది రాష్ట్రాలకు 20 శాతానికి మించి ఆదాయాన్ని తిరిగి ఇవ్వడం లేదని విమర్శించారు. సంపదని సృష్టించేది ఒకరైతే ప్రతి ఫలాలు మాత్రం ఇతరులు అనుభవిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో చట్ట సభలు ఆమోదించిన చట్టాలు బిల్లులు సైతం గవర్నర్ వ్యవస్థ ద్వారా అడ్డుకుంటున్నారని,నిధుల కేటాయింపులో కూడా వివక్ష చూపుతున్నారని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఆకలి దారిద్ర్యం నిరుద్యోగం ఆర్థికమాంద్యం నుండి తప్పించుకోవడానికి బిజెపి తన విద్వేష,విభజన రాజకీయాలను కొనసాగిస్తున్నదని విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు తమకు ఇచ్చిన



హామీలను అమలు చేయాలని కోరుతుంటే ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా వ్యవహరి స్తున్నారని విమర్శించారు. ఆర్థిక పరిస్థితి గురించి అంచనా వేయకుండానే ప్రజలకు హామీలు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలును వేగవంతం చేయకపోవడం వల్ల అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల వల్ల జిల్లాలో నష్టపోయిన పశు పోషకుల రైతుల కుటుంబాలను అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి వెంటనే వారికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, జి.రాజు,మద్దిలేటి,ఉప్పేర్, నరసింహ, నర్మద,ఈదన్న,తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అమ్మితే లైసెన్సులు రద్దు

జడ్చర్లటౌన్, మే 24 : జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలను అమ్మితే సీడ్ డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని డీఏవో వెంకటేశ్ హెచ్చరించారు. శనివారం జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్చర్ల సీఐ కమలాకర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. జడ్చర్ల మండలం ఈర్లపల్లితండాల్లో నకిలీ పత్తి విత్తనాలు నిల్వ ఉన్నట్లు సమాచారం మేరకు శనివారం పోలీస్, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టామన్నారు. తనిఖీల్లో భాగంగా ఈర్లపల్లితండాలో మేఘావత్ చంద్య అనే రైతు ఇంట్లో 35 కిలోలు , అతని కుమారుడు మేఘావత్ రవి ఇంట్లో 15 కిలోలు నకిలీ పత్తి విత్తనాలను లభ్యమైనట్లు తెలిపారు. పట్టుబడిన నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను జడ్చర్ల పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు 16 టాస్క్‌ఫోర్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో తనిఖీలు చేస్తున్నామన్నారు. ఒక్కో టీంలో సీఐ, ఎస్సై, వ్యవసాయాధికారులు ఉన్నట్లు తెలిపారు. వారంరోజులపాటు టాస్క్‌ఫోర్స్ టీమ్స్ ఎక్కడికక్కడ తనిఖీలను ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 329 సీడ్ డీలర్లు ఉన్నారని, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించినట్లు నిర్ధారణ అయితే వారి ట్రేడ్ లైసెన్సులను రద్దు చేస్తామన్నారు. అంతకు ముందు జడ్చర్ల సీఐ కమలాకర్ మాట్లాడుతూ నిందితులు చంద్య, రవిలను అదుపులోకి తీసుకొని విచారించగా జడ్చర్లకు చెందిన కృపాకర్‌రెడ్డి అనే వ్యక్తి నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేసినట్లు వెల్లడైందని చెప్పారు. ఈ మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు. కార్యక్రమంలో జడ్చర్ల ఎస్సై జయప్రసాద్, ఏడీఏ కృష్ణకిశోర్, ఏవోలు గోపీనాథ్, సిద్ధార్థ పాల్గొన్నారు.



# శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించాలి.

**శాస్త్రవేత్తలు కే సుజాత, సి యమునా.**

**మోమిన్ పేట మే 24. ప్రజా జ్యోతి:** తెలంగాణ వ్యవసాయ శాఖ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం, తాండురు వారు సంయుక్తంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా శనివారం మోమిన్‌పేట్ రైతు వేధికలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా వాడకాన్ని ఎలా తగ్గించాలి అని రైతులకు వివరించారు, అలాగే పచ్చిరొట్టే పంటలు వేసి భూసారాన్ని పెంచాలన్నారు. భూసార ఆధారిత ఎరువుల యాజమణ్యం చేపట్టి సాగు ఖర్చు తగ్గించుకోవాలని రైతులకు వివరించారు. అలాగే నీటి వృధాని అరికట్టే వివిద పద్దతులను వివరించారు. పంటమార్పిడి, మిశ్రమ పంట ఉపయోగాలను రైతులకు తెలియజేశారు. రసాయిన మందుల వినయోగం, తగ్గించి సమగ్ర సస్యరక్షణ పద్దతులను అవలంభించాలి అని రైతులకు సూచించారు. జీవ సంభంద సస్యరక్షణ మొదలైన అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు విత్తనాలు మరియు రసాయన మందులు కొనేటప్పుడు రశీదులను ఖచ్చితంగా తీసుకుని, బద్రపరుచుకోవలని సూచించారు. యూరియా వినియోగం తగ్గించాలని నూనె గింజ పంటలైన ఆయిల్ పామ్ 19 పెద్ద ఎత్తున పండించాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి జయశంకర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఏఈఓలు పెంటయ్య, శ్రీనివాసులు, చంద్రిక, శశాంక్, విత్తన ఎరువుల దుకాణదారులు రాంరెడ్డి, పాండురంగారెడ్డి, గోపాల్ రెడ్డి, సునీల్ రైతులు ఇబ్రహీం, జైపాల్ రెడ్డి, వెంకటేశం వివిద గ్రామాలనుంచి మహిళా రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోమిన్ పేట్ మండలం లోని దుర్గం చెర్వు గ్రామంలో వెల్ చాల్ దుర్గం చెర్వు మాజీ ఎంపీటీసీ ఎస్ కుశల్ కుమార్

**మోమిన్పేట్ మే 24 ప్రజా జ్యోతి:** వ్యవసాయ క్షేత్రం లో శ్రీ శ్రీ భూలక్ష్మి అమ్మవారి పంచమి వర్షకోత్సవం హోమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది శనివారం రోజు హోమం కార్యక్రమం ఆదివారం రోజు బోనాలతో అమ్మవారి నైవేద్యం సమర్పించి సాయంత్రం 3:30 నుంచి అన్నదానం కార్యక్రమం కావున దుర్గం చెర్వు గ్రామం పెద్దలు ప్రజా ప్రతినిధులు ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని శ్రీ భూలక్ష్మి అమ్మవారి పంచమి వర్షకోత్సవం విజయవంతం చేయగలరని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మాజీ వార్డ్ మెంబెర్ అనుసుజా బిచ్చయ్య సహేందర్ శ్రీకాంత్ అరుణ్ పాల్గొన్నారు



# నేడు గ్రామ పాలనా అధికారుల పరీక్ష

- పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లు, రెవిన్యూ అదనపు కలెక్టర్ లు, చీఫ్ సూపరింటెండెంట్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన భూ పరిపాలన శాఖ ప్రధాన కమీషనర్ నవీన్ మిట్టల్.
- గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి :: భూ పరిపాలన శాఖ ప్రధాన కమీషనర్ నవీన్ మిట్టల్.

**మహబూబ్ నగర్ మే 24 ( ప్రజా జ్యోతి ప్రతినిధి :** గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని భూ పరిపాలన శాఖ ప్రధాన కమీషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం భూ పరిపాలన శాఖ ప్రధాన కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, రెవిన్యూ అదనపు కలెక్టర్ లు, చీఫ్ సూపరింటెండెంట్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవిన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ పరిపాలన శాఖ ప్రధాన కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 01:30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందు అభ్యర్థులను పరీక్ష హాల్ లోకి అనుమతిస్తారని, ఉదయం 10 గంటల తర్వాత అభ్యర్థులకు పరీక్ష హాల్లోకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు అభ్యర్థులు ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్లోకి అనుమతించ బడరని తెలిపారు. పరీక్ష ముగిసే వరకు బయటకు వెళ్లడానికి అనుమతి లేదని తెలిపారు. అభ్యర్థులు ఇటీవలి పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటో, గుర్తింపు కోసం పని చేయుచున్న కార్యా లయ అధికారి జారీ చేసిన ఐడెంటిటీ కార్డు, ఆధార్ కార్డ్ తీసుకురావాలి. హాల్ టికెట్ అభ్యర్థి ఫోటోపై సంబంధిత కార్యాలయ అధికారితో సంతకం చేయించుకోవాలని. అభ్యర్థులు మొబైల్, సెల్యులర్ ఫోన్లు టాబ్లెట్లు, పెన్ డ్రైవ్ లు, బ్లూటూత్ పరికరాలు వంటి ఎలక్ట్రానిక్ లేదా ఇతర గాడ్జెట్ లు, మనికట్టు గడియారాలు వాచ్ కాలిక్యులేటర్లు లాగ్ టేబుల్ లు, వాలెట్లు పర్సులు, నోట్స్ చార్టు, వదులుగా ఉన్న సీట్లు లేదా రికార్డింగ్ పరికరాలను శరీరానికి లేదా జేబులో కట్టుకొని ఉంచుకునేవి పరీక్ష కేంద్రంలోకి తీసుకు వెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు. ముఖ్యంగా మహిళలు హ్యాండ్ బ్యాగులు, జోలాలు, పౌచులు మొదలైన వాటిని తీసుకొని పరీక్షకు రాకూడదని సూచించారు. అభ్యర్థులు విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి క్లాక్ రూమ్ నిల్వ సౌకర్యం పరీక్షా కేంద్రాల్లో అందుబాటులో లేదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష హాల్లోకి నలుపు/ నీలం బాల్ పాయింట్ పెన్నులు, ఇతర




రంగుల పెన్నులు నిషేధించినట్లు ఇంకా జెల్ పెన్నులు ఉపయోగించ వద్దని ఆయన తెలిపారు. అభ్యర్థులు పరీక్ష హాల్ నుండి బయటకు వెళ్లే ముందు సమాధాన బుక్ లెట్ ను ఇన్విజిలేటర్ కు అప్పగించాలని తెలిపారు ఒకవేళ అప్పగించనిచో వారి అభ్యర్థిత్వం తిరస్కరించడం తోపాటు క్రిమినల్ చర్యలకు కూడా గురవుతారని ఆయన పేర్కొన్నారు అన్ని సమాధాన బుక్లెట్లను ఇన్విజిలేటర్ సేకరించే వరకు ఏ అభ్యర్థి కూడా పరీక్ష హాల్ నుండి బయటకు వెళ్లకూడదని తెలిపారు పరీక్షల్లోని అభ్యర్థులు పరీక్ష ముగిసిన వెంటనే ఒకేసారి బయలుదేరాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని, పరీక్ష కేంద్రం వద్ద, స్ట్రాంగ్ రూం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్.డి.ఓ. నవీన్, చీఫ్ సూపరింటెండెంట్ మహమ్మద్ అహ్మద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్ట్ తోహిద్ కుటుంబాన్ని ఆదుకుంటాం యెన్నం శ్రీ నివాస్ రెడ్డి..

- బోయపల్లిగేట్ వద్ద మసీదులో జర్నలిస్ట్ లతో కలిసి భౌతిక కాయాన్ని సందర్శించి న ఎంఎల్ఏ
- మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ఎం ఎల్ ఏ కు వినతి పత్రం అందజేసిన ప్రెస్ క్లబ్ కార్యవర్గం.

**మహబూబ్ నగర్ మే 24 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) :** అనారోగ్యం తో మరణించిన సిటీ ఇండియా ఛానెల్ కెమెరా మెన్ తోహిద్ కుటుంబాన్ని ఆదుకుంటామని ఎం ఎల్ ఏ యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఉదయం తోహిద్ అనారోగ్యం తో ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మరణించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నరేందర్ చారీ నరేందర్ గౌడ్ లు తో పాటు జర్నలిస్ట్ లు బి కే రెడ్డి కాలనిలోని మృతుని ఇంటివద్ద భౌతిక కాయాన్ని సందర్శించి నివాల్లర్పించారు. అక్కడి నుంచి అంత్యక్రియలు నిమిత్తం మృత దేహాన్ని మోతి నగర్ తరలించారు. మధ్యలో బోయపల్లి గేట్ వద్ద మసీదులో కొద్ది సేపు మృత దేహాన్ని ఉంచారు.. ఈ సమయంలో ఎం ఎల్ ఏ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులతో కలిసి మసీదులో మృతుడికి నివాళ్ళర్పించారు. మృతుని వివరాలు కుటుంబ పరిస్థితి ని కుటుంబ సభ్యులు, మత పెద్దలు యెన్నంకు వివరించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకోవాలని ఎం ఎల్ ఏ కు ప్రెస్ క్లబ్ తరపున వినతి పత్రం అందజేశారు. మృతుని భార్య డిగ్రీ చదివిందని ఆమెకు ఉద్యోగం ఇవ్వాలని,



మృతుడికి సొంత ఇల్లు లేనందున డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరగా ఎం ఎల్ ఏ సానుకూలంగా స్పందించి అన్ని విధాలుగా ఆదు కుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ తరపున త్వరలోనే మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తామని ప్రెస్ అకాడమీ నుంచి ఆర్థిక సాయం వచ్చేలా కృషి చేస్తామని ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.